హత్యా రాజకీయాలు చేసేవారిని ఓడించండి

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి

-7లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 6, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

అన్నమయ్యజిల్లా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు సురేష్ చిరస్మరణీయమని, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశానికి బాబు జగ్జీవన్ రామ్ మహోన్నతమైన సేవ చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 05-04-1908లో జన్మించి 06-07-1986లో మరణించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర కేబినెట్ మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎంతో సేవ చేశారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడితే ఆయనకి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అణగారిన కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అందేవిధంగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. 1971లో భారతదేశానికి మరియు పాకిస్తాన్ కి మధ్య జరిగిన యుద్ధ సమయంలో బాబు జగ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు దేశ ప్రజలలో స్ఫూర్తిని నింపారన్నారు. దేశం పట్ల అదే స్ఫూర్తిని జిల్లా ప్రజలందరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, జాకీర్ హుస్సేన్ మరియు వారి సిబ్బంది, పాల్గొన్నారు.

సమతావాదికి మమతల నీరాజనాలు..!

డా. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సభలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అని.. ఆయనకు దేశం యావత్తు మమతల నీరాజనాలు అర్పిస్తోందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు కొనియాడారు. శుక్రవారం కాలెక్టరేట్ లోని స్పందన హాలులో.. సమతావాది, మానవతావాది, సుపరిపాలనా ధ్యక్షులు డా. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన ఎన్నికల మోడల్ కోడ్ నిబంధనల మేరకు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్..ప్రవీణ్ చంద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఈ రోజు మనం స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా ఇలా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం అంటే.. ఆదర్శనీయులు.. డా. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల కృషి ఫలితమే అని గుర్తు చేశారు. స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ స్ఫూర్తితో.. జిల్లాలో సుస్థిర అభివృద్ధి కోసం.. అధికారులు పాటుపడాలని సూచించారు. జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయం అని.. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ యావత్ భారతావనికే ఆదర్శప్రాయుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. ముందుగా ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, మైనార్టీ కార్పొరేషన్ల ఈడీ డా. వి. బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డిపివో ప్రభాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు మహేశ్వర్ రెడ్డి, వీరన్న, ఫిషరీస్ డీడీ శాంతి, విద్య, సాంఘిక సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నోరూరించే.. తాటి ముంజలు వచ్చేశాయ్

విశాలాంధ్ర-పులివెందుల: ప్రస్తుతం మార్కెట్‌లో లభించే తాటి ముంజలు నోరురిస్తున్నాయి. వేసవిలో మాత్రమే ఇవి లభిస్తాయి. వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు ఒకటి. ఈ తాటి ముంజలు భారదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలల్లో లభిస్తాయి. ముఖ్యంగా దక్షిణభారతదేశంలో విరివిగా దొరుకుతాయి. చలికాంలో పూతపూసి తర్వాత వేసవి ప్రారంభంలో ముంజలుగా అవతరిస్తాయి. వీటిని కన్నడంలో తాటిమంగు అని తమిళంలో మంగు అని పిలుస్తారు. శరీరాన్నా చల్లబరరిచే తాటి ముంజలు ఆరోగ్యానికి బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. ఈ మంజలో తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీనాననికి కావాల్సిన ఎనర్జీ ఉంటాయి. అందుకే వేసవిలో చలువు కోసం తాటి మంఉజలను తినడం చాలా మంచిదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. వేసవిలో ఎన్ని నీళ్లు తాగినా దప్పిక తీరకపోవడం సహజం. కానీ వీటిని తింటే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. వేసవిలో శరీరానికి అవసరమై మినరల్స్ చక్కెరలను ఇది సతమతుల్యంతో అందిస్తాయి. అధిక మొత్తంలో ఉండే విటమిన& బిఐరన్, క్యాల్షియం శరీరానికి చాలా అవసరం ఇవి రుచి లేత కొబ్బరిగా ఉంటుంది. గర్భిణీలకు కొంత మందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం పెద్ద సమస్యగా మారుతుంది. అలాంటి సమయంఓ తాటి ముంజలను తిపడం వల్ల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణవ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. సమయము సందర్భము కావడంతో అవి మార్కెట్ లోకి వచ్చేసేయ్. వాటి ధర డజను 100 రూపాయల చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. సిద్ధంగా లభించే పండ్లలో తాటి ముంజలు ఇవి చూడటానికి జల్లిలా పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా వాటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ ఆపిల్ అని కూడా పిలుస్తారు. ఎండాకాలం ప్రారంభం కాగానే మార్కెట్లో దర్శనమిస్తాయి. శరీరాన్ని అల్లబరిచే ఈ తాటి ముంజల్లో ఉండే పోషకాలు ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. ఎండాకాలంలో ఎన్ని నీళ్లు తాగినా అది చెమట రూపంలో బయటకు వెళ్లిపోయి డి హైడ్రేషన్ సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండడం వల్ల ఉంటే అనేక సమస్యల నుంచి పోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలను బ్యాలెన్స్ చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి ఐరన్ క్యాల్షియం శరీరానికి అవసరం. చాలామంది ముంజల పైన పొట్టు లాగా ఉండే పైపర తీసేసి తింటూ ఉంటారు. ఆ పొట్టు లోనే ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇవి చాలా అవసరం ఈ పొట్టు వల్లే శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజలను పొట్టు లేకుండా తింటే ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. వేసవిలో మాత్రమే లభించే తాటి ముంజల వల్ల ఉపయోగాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. కావున తాటి మంజల ద్వారా ఆరోగ్యం కాపాడుకునే అవకాశం ఉంది అని చెప్పవచ్చు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

చైర్మన్ మాచునూరు చంద్ర

విశాలాంధ్ర - మైదుకూరు : ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవా లని లేకపోతే విపత్తు తప్పదని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచు నూరు చంద్ర అన్నారు. గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటిని ఆధార్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేసవిలో రాబోయే రెండు నెలలు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. మున్సిపలిటీ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటాయని ఫలితంగా బోర్లు ఎండిపోయాయి అని అన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన ప్రజలకు రుణం తీర్చుకునే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తున్నా అని అన్నారు. సొంతంగా నా ఇంటి నుండి రోజుకు 40 వాటర్ ట్యాంకర్లకు నీటిని పట్టి మున్సిపాలిటీ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు నా వంతు కృషి చేస్తున్నానన్నారు. ఎక్కడైనా నీరు అవసరమైతే నాకు ఫోన్ చేస్తే నేను వారికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తానని తెలిపారు.

10న నా రాజకీయ ప్రణాళిక ప్రకటిస్తా: ఈనెల ఏప్రిల్ 10వ తేదీ నా రాజకీయ ప్రణాళికను ప్రకటిస్తానంటూ మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర అన్నారు. గురువారం మైదుకూరు పట్ట ణంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ 10వ తేదీ ఆలోచించి నా రాజకీయ ప్రణాళిక ప్రకటిస్తానన్నారు. అయితే మాచు నూరు చంద్ర పార్టీ మారబోతున్నారా అనే సందేహం నెలకొన్నది. ఎమ్మెల్యేతో విభేదించాల్సిన అవసరం నాకు లేదు అని అన్నారు. నా సాయం కోరి వస్తే తప్పకుండా సహాయం చేస్తాను అన్నారు.

పోట్లదుర్తిలో గడ్డివాములు దగ్ధం

రూ. 15లక్షలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధి లోని పోట్లదుర్తి గ్రామంలో రైతుల కు చెందిన గడ్డి వాములు శు క్రవారం దగ్ధమయ్యాయి. శివా రెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, లక్ష్మీ, గుర ప్ప తదితర రైతులకు చెందిన గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేదు. అప్పటికే అవి దాదాపు పూర్తిగా బూడిదయ్యాయి. పశువుల ఆహారం కోసం ఉంచుకున్న గడ్డి అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ. 15లక్షల మేర నష్టం వాటిల్లిందని వారు వాపోతున్నారు. అధికారులు వాస్తవాలను ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు వినతి చేశారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారతదేశపు మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ యువజన నాయకులు నారాయణ స్వామి తదితరులు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతికి, అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నారాయణ స్వామి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలో దళిత కుటుంబంలో 1908 ఏప్రిల్ 5వ తేదిన జన్మించారన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అప్పటి మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులతో కలిసి పోరాటం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం వారి అభివృద్ధి కోసం, అంటరాని తనం రూపుమాపడం కోసం అనేక చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఆయనను ఎప్పటికి మరువకూడదని అన్నారు.

కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

జనసైనికులు తమ సత్తా చూపాలి

విశాలాంధ్ర- రాజంపేట : టిడిపి, జన సేన, బిజెపి కూటమి గెలుపే లక్ష్యంగా ముందు కెళ్లాలని, రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా జనసైనికులు తమ సత్తా ఏంటో చూపాలని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ జన సైనికులు, కార్యకర్తలు, వీర మహిళలకు సూచించా రు. శు క్రవారం మన్నూరులోని యల్లమ్మ ఆలయం సమీపంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి అతికారి దినేష్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం తన అనుచరులతో కలిసి జనసేన కార్యాలయంలో దినేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పొత్తులో భాగంగా అనూహ్య పరిణామాలతో రాజంపేట అసెంబ్లీ స్థానం తనకు లభించిందని, జనసేన నాయకుల సంపూర్ణ సహకారం తనకు కావాలని సుగవాసి కోరగా జనసేన నాయకులను ఉద్దేశించి అతికారి దినేష్ మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని పాటించి ప్రతి జన సైనికుడు కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. టిడిపి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం గెలుపు జనసేన గెలుపుగా భావిం చాలని, అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా అంకితభావం తో పనిచేసే సుగవాసిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. మదనపల్లికి తరలిపోయిన వైద్య కళాశాల తిరిగి రాజంపేటకు రావాలన్నా, తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్ని ర్మాణం కావాలన్నా, భ్రష్టు పట్టిన రాజంపేట మున్సి పాలిటీ అభివృద్ధి చెందాలన్నా సుగవాసిని గెలిపించు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ప్రజాస్వామ్య రాజ్యం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జనసేన, బీజేపీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలని, ఈ ఎన్నికలను మ రో కురుక్షేత్ర యుద్ధం గా భావించి దుర్యోధన పాలన ను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సుగ వాసి సుబ్రహ్మణ్యం ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వికలాంగుల భూ పోరాటానికి సిద్ధం కండి:సీపీఐ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో ప్రతి వికలాంగుడికి ఇంటి స్థలం ఏర్పాటు చేయడం కోసం మరో భూ పోరాటం తప్పదని స్థానిక జై భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుళ్ళపల్లి బాలు. సభ్యులు వెంకటరమణ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో దాదాపు 1500 మంది వికలాంగులు ఇల్లు లేని గూడు వేసుకుని నివాసం ఉంటున్న నేపథ్యంలో అధికారులు తొలగిం చారని వారికోసం భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుని స్తుందని వికలాంగులంతా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఇల్లు లేని నిరుపేదలు ఇల్లు వేసుకుంటే అధికారులకు కడుపు మండుతుందని అదే భూకబ్జాదారులు స్థానిక ఎన్జీవో కాలనీలో కోట్లాది రూపాయలు విలువచేసిన స్థలాలు కబ్జా చేస్తుంటే చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని వారి పైన ఎలాంటి చర్యలకు పోవడం లేదని వారన్నారు పొలంలో వందలాది ఎకరాలు కబ్జా చేసి కంచెలు వేసి చెట్లు నాటుకుంటూ ఉంటే ఆ కంచెలకే ప్రభుత్వ బోర్డులు జరిగించి మామా అనిపించిన అధికారులు గంటలోపే ఆ బోర్డులు మాయం అయ్యా యని వారిపైన రెవెన్యూ వారు ఎందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయ లేదో సమాధానం చెప్పా ల్సిన అవసరం ఉందని దాని వెనక విఆర్ఓ జగదీశ్వర్ రెడ్డి లాలూచీ ఏమిటో చెప్పాలన్నారు. రెవెన్యూ వారు ఏర్పాటు చేసిన బోర్డులు కనపడకుండా పోవడం వెనక వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి హస్తం ఉందని అతను చేసిన అవినీతిని వెలికి తీసి అతనిని సస్పెండ్ చేయాలని వారు కోరారు ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం బోర్డులు మాయం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఎన్జీవో కాలనీలో ఉన్నటు వంటి ప్లాట్లు రి సర్వే చేసి అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే ప్రత్యేక ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఏరియా కార్యవర్గ సభ్యులు యువజన నాయ కులు అనిల్. రమణ. భరత్. సిపిఐ పట్టణ నాయకు లు నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి. నారాయణ. ఏసన్న లక్ష్మణ్. డిహెచ్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు రమణ. వికలాంగుల అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణదాత సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రాణదాత సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని యాచకులకు, నిస్సహాయు లకు, సాధువులకు, వృద్ధుల కు దాతలు నూకల కిషోర్ కుమార్, నూకల చైతన్యలు అన్నదానం నిర్వ హించారు. దాతలకు ప్రాణదాత సేవా సమితి చైర్మెన్ సునీల్ ధన్యవాదాలు తెలిపారు. అన్నదానం పుణ్యకా రం అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. దాతలు అన్నదానం కార్యక్రమం చేయాలనుకునేవారు 94414 04207, 98856 02090 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమం లో నారాయణరెడ్డి, లాయర్ సుమంత్, రాజులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో రంజాన్ మాసం పురస్కరిం చుకొని 50మంది దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో దాతలు కీ.శే హైటెక్ గైబుసా గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు హైటెక్ ఫయాజ్‌లు దుస్తులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ బాషా, చెన్నకేశరెడ్డి, వెంకటసుబ్బయ్య, హనుమంతు, అల్తాఫ్, భద్రుడు, దివ్యాంగులు పాల్గొన్నారు.

టీడీపీ నుండి వైసీపీ లోనికి 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ నందు ఉన్న ఎం కె ఎస్ కళ్యాణ మండపం నందు గురువారం ఇఫ్తార్ విందు డిప్యుటీ సిఎంఅంజాద్ బాషా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్బి. అంజాద్ భాషా హాజరైయారు అనంతరం అయన ఆధ్వర్యంలో టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి మాహ్మద్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ డైరెక్టర్ అబ్దుల్ కబీర్, స్కూల్ ప్రెసిడెంట్ మహ్మద్, అబ్దుల్ అజీజ్, అక్రమ్, వారి మిత్రులు కుటుంబ సభ్యులు చేరినారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ సునీల్ కుమార్ కార్పొరేటర్లు రామకృష్ణారెడ్డి, జేజే రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,ఉస్మాన్, గాయాజ్, అలీ అక్బర్, చాక్లెట్ గౌస్, అజ్మతుల్లా , మహమ్మద్ షఫీ, జహీర్, పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

విశాలాంధ్ర-గాలివీడు:సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించినట్లు లక్కిరెడ్డి పల్లి సి.ఐ జీవన్ ఆనంద్ పేర్కొన్నారు. శు క్రవారం గాలివీడు మండలంలో ఎస్సై వెంకటప్రసాద్ తో కలసి గాలివీడు,నులివీడు, కొర్లకుంట,అరవీడు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ సెంటర్లుపై ఎలక్షన్ విధుల కోసం వచ్చిన కేంద్ర బలగాలను ఆయా ప్రాంతాలపై అవగాహన పెంచు తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రశాంత వాతా వరణంలో ఓటు హక్కును వినియోగించుకు నేందుకే ఈ ప్రదర్శన చేపట్టామన్నారు. ఓటు హక్కు ధైర్యంగా వినియోగించుకునేందుకు ఈకవాతు ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న మల్లెపల్లె పంచాయతీ చెంచ య్య గారి పల్లెకు చెందిన పొంగూరు సుబ్బ య్య(65) గురువారం మల్లెపల్లె సచివాల యం వద్దకు వెళ్లి పింఛన్ కోసం వచ్చి తీవ్ర మైన ఎండతో నిల్చోని పింఛన్ తీసుకొని ఇం టికి వెళ్లాడు. శుక్రవారం వడదెబ్బతో స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబసభ్యులు 108 లో మైదుకూరు ఆసుపత్రికి తరలిస్తుం డగా మృతి చెందినట్లు తెలిపారు. సుబ్బయ్య మృతి కి ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, జడ్పీటీ సీ రా మ గోవిందారెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్‌లు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారు మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ కొన సాగి ఉంటే సుబ్బ య్య మృతి చెందేవాడు కాదన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర- బద్వేల్ : పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవ కార్యక్రమం బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి అధ్వర్యంలో పూలే ఆశయ సాధన సమితి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి, ప్రజాసంఘాలు ముఖ్య అతిథులుగా విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ రాజకీయంలో ఓటమి లేని వీరుడని ఎన్నో కేంద్ర మంత్రి పదవులు,ఉప ప్రధానిగా భారతదేశానికి సేవ చేసినటువంటి దళిత జాతీయ నాయకుడు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఒరే ఆశ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి బాబు జగజ్జీవన్ రా మా ఆశే సాధన సమితి చైర్మన్ బాబయ్య సాధన సమితి నాయకులు ముల్లపాటి పిచ్చయ్య,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నాయకులు సి. వి నాగేశ్వరరావు,బాబూ జగ్జీవన్ రాం ఆశయ సాధన సమితి అధ్యక్ష, ,కోశాధికారి ఓబయ్య, గొడుగునూరు రాజేంద్ర ప్రసాద్,పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర నాయకులు పిచ్చయ్య, దళిత నాయకులు ఓ.ఎస్ .వి ప్రసాద్, పడిగే వెంకటరమణ.దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్,ఆవాజ్ కమిటీ బపట్లణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎ సత్తార్ షేక్ అన్వర్ భాష ,బీసీ చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బీ.సీ రమణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. రామసుబ్బయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్,పట్టణ బీసీ నాయకులు ఎస్.ఎన్ సుబ్బరాయుడు, వడ్డమాను వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం

విశాలాంధ్ర -మదనపల్లి: లారీ ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన దొమ్మన్న బావి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని, కురబలకోట మండలం, దొమ్మన్నబావికి చెందిన శ్రీనివా సులు(28) దొమ్మన్న బావికి సమీపంలో బైకుపై వెళుతుండగా, లారీ వేగంగా వచ్చి బైకును ఢీకొట్టడంతో శ్రీనివాసులు అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న ముదివేడు ఎస్సై మల్లికార్జునరెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రి మార్చు రీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

దేవపట్ల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: దేవపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇరువురు డాక్టర్లు శుక్రవారం విధులకు డుమ్మా కొట్టారు. అక్కడ ఇరువురు డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు . ఎటువంటి సెలవు చీటీ, అనుమతి లేకుండా ఇరువురు డాక్టర్లు ఏకకాలంలో గైర్హాజరయ్యారు. వైద్యం కోసం వచ్చిన వారు డాక్టర్లు లేకపోవడం తో ఉన్న సిబ్బంది వద్ద మందులు మాత్రలు తీసుకొని వెళ్తున్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య దేవపట్ల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బం దిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురు డాక్టర్లకు ఫోన్ చేసి ఎటు వంటి సెలవు లేకుండా ఎందుకు విధులకు గైర్హాజరయ్యారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఒక్కరు సెలవు పెట్టిన మరొకరైన విధు లకు హాజరు కావాలని వచ్చిన పేషెంట్లకు వైద్యం ఎవరు చేస్తారని ఆగ్ర హించారు. ఇలాంటి సంఘటన మరొకసారి పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ ఇక్కడ డాక్టర్లు నిర్లక్ష్యంగా విధులు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. పై స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరబడడంతోనే సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి కారణమని పలువురు చర్చించుకుంటు న్నారు. జిల్లా అధికారులు గైర్హాజరైన డాక్టర్లపై చర్యలు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సుండుపల్లె మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజంపేట శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,తోపాటు మండల నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని అగ్రహా రంలో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు అనం తరం పార్టీ కార్యాల యాన్ని ప్రారంభించి, ప్రచార రథంలో నాయకులు కార్యకర్తలతో కలసి ర్యాలీగా స్టాండు కోడలికి చేరుకున్నారు వీరికి క్రేన్ సహాయం తో గజమాలను బహూకరించి, ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట్రం మరింత అభివృద్ధి సంక్షేమం జరగాలంటే మళ్ళీ జగనన్నను సీఎంగా చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ముస్లింలకు 4% రిజర్వేషన్ కొనసాగాల న్నా. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పెన్షన్లు, అభివృద్ధి పథకా లు ఇంటింటికీ చేరాలన్నా. మేనిఫెస్టోలో చెప్పిన విధం గా అన్ని హామీలు నెర వేరాలంటే.మళ్ళీ మనం జగనన్నను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి : రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నాకు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి అత్యధిక మెజారిటీని ఇచ్చి గెలిపించాలన్నారు. మండలంలోని మైనార్టీ నాయకులతో పాటు మండల కేంద్రంలో పర్యటిస్తూ, ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం, గుల్ల వాండ్ల పల్లి,ఎగువ ఈడిగపల్లె, రెడ్డివారిపల్లి, సిద్ధారెడ్డి గారిపల్లి, పెద్దమాదిగపల్లిల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నియోజకవర్గ నాయకు లు విజయ సాగర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురా లు అజం తా రాణి, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం భాష, రజాక్ బాషా,జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులపై నిందలు మోపడం సరికాదు

విశాలాంధ్ర-పులివెందుల: ఆర్యవైశ్యులపై మాజీ సీఎం చంద్రబాబు నిందలు మోపడం సరికాదని వర్తక విభాగ జిల్లా అధ్యక్షుడు మిట్టా కరుణాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల పట్టణం లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు మతిభ్రమించి ఆర్యవైశ్యులపై అసం బద్ధ ఆరోపణలు వేస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో చంద్రబాబు రాజకీయ క్యాంపెన్లో రావులపాలెం సభలో మాట్లాడుతూ కిరాణాకొట్లను విమర్శించా రన్నారు. ఆ గంజాయి కూడా ఆర్యవైశ్యులు నడిపే కిరాణా కొ ట్లల్లో దొరుకుతుందని అనడం ఆయన 40 ఏళ్ల రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. చంద్రబాబు ఆర్యవైశ్యులపై నిందలు మోపేముందు అన్ని తెలుసుకొని మాట్లాడితే మం చిదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఆర్యవైశ్యులు సహాయం చేయడంలో ముందుం టారని, అలాగే కరోనా కాలంలో కూడా కష్టకాలంలో ఆదుకున్న విషయాన్ని కరుణాకర్ గుర్తు చేశారు. అలాంటి ఆర్యవైశ్యులను కించ పరిచే విధంగా తెలుగుదేశం అధినేత మాట్లాడడం శోచనీయమన్నా రు. అలాగే అమ్మవారి శాల అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులపైన ఇష్టమొచ్చి నట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు. రాబోయే ఎన్నికల్లోఆర్యవైశ్యుల తడాఖ చూపిస్తా మన్నారు. బండి మర్చంట్స్ సెక్రెటరీ పుల్లగూర సుధాకర్ మాట్లాడుతూ ఏ రాజకీయ నాయకులైన అన్ని అన్ని విషయాలు తెలుసుకొని విమర్శిస్తే మంచిదన్నారు. ఓట్ల పబ్బం కోసం బహిరంగ సభలలో మీ ఇష్టానుసారం గంజాయి, డ్రగ్స్ ఆర్యవైశ్యుల పైన నిందలు మోపితే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఆర్యవైశ్యులు ఉన్నారని వారిని కూడా సంప్రదించి మాట్లాడితే మంచిదని హితవు పలికారు.

జగన్ కు మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: జగన్ కు మరో అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిని చేస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని రాయచోటి ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం చిన్నమండెం మండలం లోని సి పొలిమేర పల్లె గ్రామం లోనూ, బోనమల గ్రామంలోని అన్ని పల్లెలలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలిసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. పొలిమేరపల్లె గ్రామంలోని బెస్తపల్లె, కాయలవాండ్ల పల్లెలోనూ, బోనమల గ్రామంలోని నాగూరి వాండ్లపల్లె, కనకంటి వారిపల్లి, పాలెం నగరి, కస్పా, గొల్లపల్లి లో ఇంటిం టి ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయా లని ఓటర్లను అభ్యర్ధించారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి మిదున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచులు లోకేశ్వర్ రెడ్డి, ఆగ్రోస్,ఎంపీటీసీ వెంకటప్ప నాయుడు, వైస్ ఎంపిపి ఎజాస్ అలీ ఖాన్, ఎంపిటిసి రమేష్, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మాజీ సర్పంచ్ అమ్మాజీ, మండల జె సి ఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, వైసీపీ నాయకులు జేసీపి శేఖర్, మురళి, వెంకటేశ్వర్లు, నారాయణ, శివయ్య, శ్రీపతి గుర్రయ్య, పవన్, గురుదేవ,రామమోహన్, చంద్రా రెడ్డి, రాజు, సాయి,శ్రీనాథ్, లోక్ మల్లికార్జున, క్రిష్ణ, అనంద్, జయసంకర్ రెడ్డి,చెన్నకేశవ, జాబీద్, సిబక తుల్లా ఖాయం, అగ్రూ, యేహియా ఖాన్, రమేష్,చంద్ర రెడ్డి, రామచంద్ర,సురేంద్ర రెడ్డి, ఆనం ద్ రెడ్డి, రమేష్,ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని ప్రైవేట్ బిల్డింగ్ వద్ద అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని వారు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు, ఎంపీపీ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువ లేనిదని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, ఉప ప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం శంకర్ రెడ్డి, జోగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అలీవర్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం, మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మడల కేంద్ర పరిధిలోని స్థానిక ఐదు రోడ్ల కూడలి బద్వేల్ రోడ్డులో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జమ్మి చెట్టు సమీపంలో చలివేంద్రాన్ని తోట్లపల్లె అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు అయిన శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామివారు ఆశీస్సులతో మద్దిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన లెక్కల సిద్ధారెడ్డి. ఆయన సతీమణి ఓబులమ్మ వారి కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోట్లపల్లె అచలానంద ఆశ్రమం మఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి వారు చేతులమీదుగా ప్రారంభించారు. ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం ఎండలు విపరీతంగా ఉండటంతో భక్తుల కు, ప్రజలకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభిం చడం ఆనందదాయకమ న్నారు. అందులో భా గంగా 1000మందికి మజ్జిగను పంపిణీ చేశారు.

రేపు బి.ఠంకు షర్మిల రాక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం లోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి రేపు మధ్యాహ్నం 2గంటలకు బ్రహ్మంగారి మఠానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా వస్తున్నారు. మే 13వ తేదిన జరిగబోయే ఎన్నికలను ఉద్దేశించి కడప పార్లమెంట్ అభ్యర్థిగా షర్మిల రెడ్డి పర్యటిస్తున్నారు. వీరి వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా, మాజీ రాజ్యసభ సభ్యుడు, చైర్మన్ నర్రెడ్డి తులసీరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన బాబు జగజ్జీవన్ రామ్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అణగారిన వర్గాల హక్కుల కోసం భారతదేశ ఉప ప్రధాని రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ అలుపెరగని సమరం సాగించిన యోధుడని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. శుక్రవారం బాబు జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశలోనే గాంధీజీ అహింసా మార్గానికి ఆకర్షితుడై 1930 లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ అన్వర్ భాష, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్,జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తుమ్మల సురేష్, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ఎంపిటిసి లు రౌఫ్, ఆంజనేయులు, వైసిపి నాయకులు కార్యకర్తలు మల్లు కృష్ణారెడ్డి,తొండం రాజేంద్ర,మారెళ్ళ చందు,దామర్ల సిద్దయ్య, డివి రమణ,భూంపల్లి నాగరాజు, నగిరిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బెటాలియన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర - సిద్దవటం : 11వ పోలీస్ బెటాలియన్ భాకరాపేట నందు కమాండెంట్ పి. రవిశంకర్ ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా గౌరవ అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్పు, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్పు మాట్లాడుతూ ఆయన అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెం ట్ డి. నాగేశ్వరప్పు, అసిస్టెంట్ కమాండెంట్‌లు పి.యెన్.డి. ప్రసాద్, జయ ప్రసాద్, ఆర్‌ఐలు, పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు మజ్జిగ, అన్నం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం జ్యోతి సచివాలయము పరిధిలోని జ్యోతి గ్రామం,జ్యోతి హరిజనవాడ, ఖాదర్ బంగ్లా, పొన్నవోలు, పి కొత్తపల్లి హరిజనవాడ, పి కొత్తపల్లి గ్రామం, వెంకటాయపల్లి, చలమారెడ్డి కొట్టాలు, వెంకటాయపల్లి గ్రామం, పిచన్ తీసుకోను వచ్చినవారికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పింఛన్‌దారులకు వైసిపి మహిళ మండల అధ్యక్షురాలు సౌ రెడ్డి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అన్నం, మంచినీరు, మజ్జిగ, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుంటూరెడ్డి, జ్యోతి శివారెడ్డి, ఎన్.వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి భక్తుల భక్తుడు పాల్గొన్నారు.

జగనన్న పరిపాలనలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి మండలం కాటిమాయకుంట గ్రామం గుంటి టమడుగు హరిజనవాడ మరియు గాలివీడు మండలం చీమల చెరువు పల్లి గ్రామం చీమలచెరువు పల్లెలో బీసీ నాయకులు విజయభాస్కర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో మాట్లాడుతూ మహిళలు వారు చెబుతు ఈరోజు మేమం దరం కూడా జగనన్న మాకు అన్ని విధాల ఆదుకుంటు న్నాడన్నారు. పట్టెడు అన్నం తింటున్నామంటే జగనన్న పుణ్యమే , మా బిడ్డలు మంచి చదువులు చదువుతున్నారంటే అదీ జగనన్న పుణ్యమే మాకు అన్ని విధాల ఆదుకున్న నాయకుడు జగనన్న ఎన్నో ప్రభుత్వాలు ఉన్నాయి కానీ ఏ ప్రభుత్వము జగనన్న మాదిరి చేసింది లేదు అంత మాయమాటలు చెప్పె నాయకులు జగనన్న ఒక్కడే మాట కట్టుబడి చేస్తానన్నాడు. నవరత్నాల్లో భాగంగా అవే కాకుండా చేయూత, అయితే నేమీ మరెన్నో కార్యక్రమాలు పెట్టి మమ్మల్ని అందరినీ ఆదుకున్నాడు కాబట్టి మేము అందరం కూడా జగనన్నకు రుణపడి ఉన్నాము .జగనన్న రుణం తీర్చుకునే సమయం ఇప్పుడు వచ్చినది మా కోసం ఎన్నో సార్లు బటన్ నొక్కాడు. మేము జగనన్న కోసం రెండు బటన్లు నొక్కడానికి మేమంతా కూడా సిద్ధం అనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆనాడు రాజ శేఖరరెడ్డి ముస్లింలకి 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఇప్పుడు అదే రిజర్వేషన్లతో మా బిడ్డలు రాజన్న కొడుకు జగనన్న కట్టిన గ్రామ సచివాలయంలో కాకుండా మరెన్నో రంగాలలో ఉద్యోగాలు చేస్తున్నారు అని ముస్లిం మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. డప్పు కళాకారులకి పింఛన్ ఇచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో అన్ని విధాల ఆదుకున్న నాయకుడు మన భవిష్యత్తు జగనన్నని వారు తెలిపారు. ఉచితంగా భీమిచ్చి నెల నెల వేయి రూపాయలు డబ్బులు ఇచ్చి కరోనా కష్టకాలంలో కూడా ఆటో వాళ్ళకు 10000 అయితేనేమీ,అమ్మ ఒడి అయితే నేమి చేయూత, ఆసరా, విద్యా జీవన వసతి దీవెన, ఇలా ఎన్నో విధాలుగా కరోనా కష్టకాలంలో,మా బిడ్డలను ఆదుకున్న నాయకుడు జగనన్న. మా బంధువులు కూడా మమ్మల్ని చూడ్డానికి వచ్చేవారు కాదు. అలాంటి టైం లో మాకు జగనన్న వచ్చి ఆదుకున్నాడు. అలాంటి నాయకుడి కి ఎప్పుడు రుణపడి ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ రెడ్డి, సురేష్, పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బాబూ జగజ్జివన్ రావ్ జయంతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావ్ 117 వ జయంతి కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా... దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎం. సుధీర్ కుమార్, జిల్లా కోషాధి కారి సుధాకర్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్ లు జగజ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... బాబూ జగజ్జీవన్ రావ్ అంటరానివారి శ్రేయస్సుకు తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం ఏర్పాటైన భారత ప్రభుత్వంలో కార్మిక శాఖా మంత్రిగా, విదేశాంగ వ్యవహారాల మంత్రి గా, వ్యవసాయ శాఖా మంత్రి గా, అలాగే దేశ మొట్టమొదటి దళిత ఉప ప్రధాన మంత్రి గా సుమారు 33 సం రాలపాటు వివిధ హోదాలలో దేశానికి సేవలు అందించారని వారు కొనియాడారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రావ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్య వాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబు జగజ్జీవన్ రామ్ గారి జయంతి అంటరానివారి శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నాం బాబు జగ్జీవన్ రావ్ గారు అని వారు అన్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్య వాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబు జగజ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులు అని వారు పేర్కొన్నారు.

కల్యాణ్ జ్యుయలర్స్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని అందించనున్న విలాసవంతమైన షోరూమ్ ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, దిగ్గజ జ్యుయలరీ సంస్థల్లో ఒకటైన కల్యాణ్ జ్యుయలర్స్, ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో కొత్తగా తీర్చిదిద్దిన షోరూమ్‌ను నేడు ప్రారంభించింది. ప్రముఖ నటి శ్రీలీల ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. కల్యాణ్ జ్యుయలర్స్‌కి చెందిన విస్తృత శ్రేణి డిజైన్లు ఇందులో అందుబాటులో ఉంటాయి. కొనుగోలుదారులకు అత్యుత్తమ మైన, ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతిని అందించేలా సకల సదుపాయాలతో ఈ షోరూమ్ తీర్చిదిద్దబడింది. కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ "కల్యాణ్ జ్యుయలర్స్ కొత్త షోరూమ్ భారీ ప్రారంభో త్సవానికి హాజరు కావడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. విశ్వసనీయత, నిజాయితీ, కస్టమర్ల పట్ల నిబద్ధత కలిగిన బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించగలగడం ఎంతో గర్వకార ణమన్నారు. ఆకర్షణీ యమైన ఆభరణాల కలెక్షన్‌తో ఇక్కడి ఆభరణాల ప్రేమికు లను కల్యాణ్ జ్యుయలర్స్ నిస్సందేహంగా ఆకట్టుకోగలదు" అని నటి శ్రీలీల తెలిపారు.కొత్త షోరూమ్ ఆవిష్కరణపై మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో సరికొత్తగా తీర్చిదిద్దిన కల్యాణ్ జ్యుయలర్స్ షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా మా కస్టమర్ల అవసరాలకు తగ్గట్లుగా ఆభరణాలను అందించే సమగ్ర వ్యవస్థను అందుబాటులోకి తేవడం, వారికి అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని కలిగించడమనేది మా లక్ష్యం.విశ్వసనీయత, పారదర్శకత అనే మూల సూత్రాలకు కట్టుబడి ఉంటూనే కస్టమర్లకు ప్రపంచ స్థాయి అనుభూతిని అందించేందుకు ఎప్పటికప్పుడు మమ్మల్ని మేము సరికొత్తగా తీర్చిదిద్దుకుంటూనే ఉంటున్నాము. నాణ్యా త, సేవపై ప్రధానంగా దృష్టి స్వచ్ఛతకు భరోసా కల్పించేలా కొనుగోలు దారులకు కల్యాణ్ జ్యుయలర్స్ 4-లెవెల్ అష్యూరెన్స్ సర్టిఫికెట్, ఆభరణాలకు ఉచిత లైఫ్‌టైమ్ మెయింటెనెన్స్, ఉత్పత్తికి సంబంధించి సవివరమైన సమా చారం అందించడంతో పాటు పారదర్శకమైన ఎక్స్చేంజ్, బై-బ్యాక్ విధానాలను సంస్థ అమలు చేస్తోంది. షోరూమ్ లో పేరొందిన కల్యాణ్ జ్యుయలర్స్ హౌస్ బ్రాండ్స్ అన్నీ లభిస్తాయి. ముహూరత్ (వెడ్డింగ్ జ్యుయలరీ కలెక్షన్), ముద్ర (హ్యాండ్‌క్రాఫ్టెడ్ యాంటిక్ జ్యుయలరీ), నిమహ్ (టెంపుల్ జ్యుయలరీ) అనోఖి (అన్‌కట్ డైమండ్స్) మొదలైనవి వీటిలో ఉన్నాయి.

భద్రకాళీ అమ్మవారికి రాహుకాల పూజలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో వెలసియున్న శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము నందు శుక్రవారం రాహు కాలం సమయం లో శ్రీ భద్రకాళీ అమ్మ వారికి స్థానిక మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పలువురు పాల్గొన్నారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు.

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్

విశాలాంధ్ర - మైదుకూరు : కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 27వ తారీఖున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం మేము సిద్ధం అనూ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు మండలం విశ్వనాథపురం గ్రామపంచాయతీ విశ్వనాథపురం గ్రామాని కి చెందిన ఆకుల సంజీవరాయుడు ఫీల్డ్ అసిస్టెంట్ ఇతను జన సమీకరణలో భాగంగా ఆర్టీసీ బస్సులో రాజకీయ నాయకులతో ఆర్టీసీ బస్సు నందు జనాన్ని సమీకరిస్తూ మేము సిద్ధం మా బూతు సిద్ధమనే కార్యక్రమంలో పాల్గొనడం. అందువలన ఇతని ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘించడం దున్న విధులనుంచి తొలగిస్తున్నట్లు మైదుకూరు నియోజకవర్గం ఎన్నికల అధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది.

సుగవాసి గెలుపునకు కృషి చేస్తా :అతికారి దినేష్

విశాలాంధ్ర- సిద్దవటం : రాజంపేట నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి గా సుగవాసి సుబ్రహ్మణ్యంను పొత్తు ధర్మం పాటించి నియోజకవర్గ స్థాయిలో ఉన్న జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో సుగవాసి సుబ్రహ్మణ్యంను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త అతికారి దినేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీతో పాటు నడుస్తామని టిడిపి వేసే ప్రతి కమిటీలో జనసేన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన తెలియజేశారు. రాజంపేట జిల్లా కేంద్రం రాకపోవడానికి వైకాపా పార్టీ తీరని ద్రోహం చేసిందని రాజంపేట నియోజకవర్గంలో అన్ని మండలాలు వెనుకబడి ఉన్నాయని అభివృద్ధి లేదని వైకాపా పార్టీని ఎండ కడతామని ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త దినేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య ఎం నాగరాజా పోలిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావ్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడి గా, ఉప ప్రధాని గా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. 52 ఏళ్లపాటు పార్లమెంటును ఏలిన మహా అనుభవ శీలి అన్నారు. వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన సేవలు అనిర్వ చనీయమని కొనియాడరు. ఈ కార్యక్రమంలో పాలకొండ దేవస్థాన మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

50 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీలో హరిజనవాడకు సంబంధించి 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి. ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండలం ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, చిత్త రవి ప్రకాష్ రెడ్డి, మేరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రవి రామచంద్రారెడ్డి, జయరాములు, శ్రీనివాసులు రెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేరంగుల గురవయ్య, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రమణారెడ్డి, ఓబయ్య, వేణు, బి నాగయ్య, ఎం. రవీంద్రారెడ్డి, ఎక్కలూరి శ్రీనివాసులు, ఎం రమణారెడ్డి, పి గురువు రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధిగా గంగాధర నాయుడు

విశాలాంధ్ర-రామాపురం: రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధిగా రామాపురం మండలం రాచపల్లి పంచాయతీ బీడవాండ్ల పల్లెకు. చెందిన గురిగింజ కుంట గంగాధర నాయుడు ఎంపికయ్యా రు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు. రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ చిన్నబాబు. తాను తెలుగుదేశం పార్టీలో తాను క్రియాశీలకంగా ఉండడంతో తెలుగుదేశం పార్టీ తనను గుర్తించి తనకు ఈ పదవి ఇవ్వడం సంతోషమన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తన వంతుగా పార్టీకి కృషి చేస్తానన్నారు.

40 సంవత్సరాలుగా టిడిపిలోనే ఉన్నాను

మైనార్టీ నాయకుడు మేకల మహబూబ్ బాషా

విశాలాంధ్ర - సుండుపల్లె : ఇంటికి వచ్చారని తాగునీరు ఇస్తే బలవంతంగా వైసిపి కండువా వేశారని, ఫోటోలు తీసి ప్రసార మాధ్యమాల్లో వైసీపీలో చేరినట్లు ప్రచారాలు చేయడం సమంజసం కాదని మైనార్టీ నాయకుడు మేకల మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం వైసిపి ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథరెడ్డి లో ఇంటికి వచ్చి వైసీపీలో చేరమంటే నేను టిడిపిలోనే ఉన్నానని చెప్పాను. బలవంతంగా కండువా వేసి ఫోటోలు తీసి ప్రచారం చేయడం ఏమిటని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఖండించారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి టిడిపిలోనే ఉన్నాను టిడిపి తోనే కొనసాగుతానని ఆయన తెలియపరిచారు.మా మైనార్టీ కుటుంబాలు అన్ని తెలుగుదేశం పార్టీకి దశాబ్దాల నుండి అండగా ఉ న్నామని పేర్కొన్నారు.

జనాలు రాకపోతే టిడిపి నాయకులకు కండువాలు వేస్తారా..!: వైసిపి రోడ్ షోలకు ప్రచారాలకు జనాలు రాకపోతే టిడిపి కార్యకర్తలు ఇంటికి వెళ్లి బలవంతంగా కండువాలు వేసి పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప తెలిపారు. మండలంలో ఒక్క టీడీపీ కార్యకర్త, నాయకుడు కూడా వైసీపీలోకి రారు ఎందుకంటే గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ అరాచకాలను చూసి ఆవేదనతో ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరం టిడిపి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డప్ప, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్ రాజు, చంద్రమౌళి, మడితాడు భాష, ఎల్ వి రమణ, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామ్, ఉప సర్పంచ్ ఆకుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే బలిజలకు సముచిత స్థానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బలిజ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారిని తమవంతుగా అన్ని విధాల ఆదుకో వడం జరుగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు తెలిపారు.కడప నగరం వైఎస్ఆర్ ఆడిటోరియంలో బలిజల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయా నేతలు మాట్లాడుతూ ఎన్నికల్లో బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించింది వైఎస్సార్ సీపీయేనని తెలిపారు. కడపలో రూ. 6.25 కోట్లతో బీసీ భవన్ నిర్మించి బలిజల పట్ల తమకున్న అభిమానా న్ని చాటుకోవడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా సిఎం వైఎస్ జగన్ పాలన సాగించారని, వడ్డించే వాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న ఒక్కటేనని అంటారన్నారు. కడపలో 2 వేల కోట్లకు పైగా నిధు లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో బలిజలకు ప్రాధాన్యతనిస్తామని, రాబోయే ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్ ను మరోమారు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ సమావేశంలో వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్రనాథ్‌తోపాటు పెద్ద ఎత్తున హాజరైన బలిజ నాయకులు, బలిజలు సామాజిక వర్గ ప్రజలు పాల్గొన్నారు.

36వ డివిజన్ టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 36వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం టిడిపి నాయకులు 36 డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని సాయి పేట లో తెలుగుదేశం పార్టీ 36 37 49 50 డివిజన్లో సంబంధించిన పార్టీ కార్యాలయం శు క్రవారం ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా ఈ ఇంచార్జ్ ఆర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించే రోజు దగ్గర పడిందని ప్రజలు ఓటు తో ఆయనకు బుద్ధి చెప్పనున్నట్లు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలి పారు. ఎక్కడ చూసినా భూకబ్జాలు దౌర్జన్యాలు తో ప్రజలు విసిగి చెందినరన్నారు అనం తరం 36వ డివిజన్ టిడిపి నాయకులు మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ గల్ఫ్ నుండి ఎన్నికల కొరకు వచ్చానని కడప నియోజకవర్గంలో మాధవి రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అందరిని పిలిచి పార్టీ కార్యాలయం ప్రారంభించి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి నగర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, అప్సర్ ఖాన్, వలిసగాండ్ల సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి,రాజా, డాక్టర్ జిలాన్ భాష, రెడ్డయ్య యాదవ్, పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం కృషి చేస్తున్న ప్రతీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను గౌరవిస్తానని వారి కష్టాలను తన కష్టాలుగా భావించి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. జరగబోయే సాధారణ ఎన్నికలలో ప్రతి కార్యకర్త విరోచితంగా పోరాటం చేసి ఎన్నికలలో తన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం వల్ల ఆర్థికంగా నష్టపోయిన కార్యకర్తలను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదుకుంటామని హామీ ఇచ్చారు . అనంతరం నూలివీడులో మాజీ ఎంపిటిసి పొట్టి పార్వతమ్మ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాల కోసం పెన్షన్ దారులను బలి చేయవద్దు : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుళ్లు స్వార్థ రాజకీయాల కోసం ఎర్రటి ఎండలో పెన్షన్ దారులను బలి చేయవద్దు అని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని సిపిఐ ప్రధాన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ డబ్బులు చెల్లించకుండా వైసిపి, టిడిపి నాయకులు ఒకరిపైన ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ పెన్షన్ దారులైన వికలాంగులు, వితంతు వులు, వృద్ధులను ఇబ్బందులు పెట్టవద్దన్నా రు.వేసవిలో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ అధికారులు పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు.

వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం:టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు: టీడీపీ అధికారంలోకి వచ్చిన వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని,అందుకు టీడీపీ ఎప్పుడు వ్యతిరేకం కాదని,జగన్మోహన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబుపై నిందలు వేసివచ్చే ఎన్నికల్లో గెలవాలనే ప్రయత్నం చేస్తున్నారని, వైసీపీ కంటే టీడీపీ పార్టీ వాలింటర్స్ కు మెరుగైన సౌఖ్యర్యాలు చంద్రబాబు కల్పిస్తారని,ఇప్పటికే పలు సభలలో చంద్ర బాబు హామీ ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నారు. వారు పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా కోటపల్లె బాబు రెడ్డి, వారణాసి శ్రీకాంత్ రెడ్డి,పురం రామ్మూర్తి,కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర లు మాట్లాడుతూ,వాలంటీర్ లను రెచ్చగొట్టి దాని ద్వారా రాజకీయంగా లబ్దిపొందాలని వైసీపీ చూస్తుందని,వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదని,ఎలక్షన్ కమీషన్ ఆదేశాలమేరకు వలంటీర్ వ్యవస్థ కాకుండా ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్ పంపిణీ చేయాలని తెలుగుదేశం పార్టీ కోరిందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26లక్షల మంది సిబ్బంది ఉన్నప్పటికీ గ్రామంలో సగటున45మంది వరకు పెన్షన్ దారులు ఉండగా రోజుకు20మందికి ఇచ్చిన రెండు రోజుల్లో పెన్షన్ ప్రక్రియ పూర్తి చేయచ్చునని అన్నారు.పేదలు, వృద్దులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ తో జగన్మోహన్ రెడ్డి కొత్త డ్రామా కు తెర లేపారన్నారు.మొట్టమొదటి సారిగా పెన్షన్ పథకం ప్రవేశపెట్టింది స్వర్గీయ నందమూరి తారకరామారావు రూ,35రూపాయలతో పథకం ప్రారంభించారని,2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ,200 రూపాయలు నుంచి 2000చేసింది చంద్రబాబే నని అన్నారు.ఏడాదికి రూ,250రూపాయలు పెంచి ఐదేళ్లల్లోవెయ్యి రూపాయలు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని అన్నారు.ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పెన్షన్ లబ్ధిదారులకు 4.000వేలు పెన్షన్ అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటపల్లె బాబు రెడ్డి, వారణాసి శ్రీకాంత్ రెడ్డి,పురం రామ్మూర్తి,యల్లెల రెడ్డెప్పరెడ్డి,షామియానా జయన్న, కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర, కోటపల్లె శివారెడ్డి, కోటపల్లె గుట్టం నరేష్ రామ్ కుమార్ రెడ్డి, నల్లారి రియాజ్, రెడ్డిబాషా,ముబారక్,షౌఖత్,చాను, బాబు, రామకృష్ణ, చంద్రయ్య, సుబ్బయ్య, ప్రసాద్వెంకట రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి

విశాలాంధ్ర– పీలేరు:– భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో అంబేద్కర్ కూడలి నందు భారతీయ అంబేద్కర్ సేన, మాల మహానాడు నాయకులు సంయుక్తంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాలమహాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణి కుమార్ లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోసించే స్థాయికి చేరుకున్న బాబు జగ్జీవన్ రావ్ జీవితం స్ఫూర్తిదాయకమని వీరు కొనియాడారు. బాబు జగ్జీవన్ రావ్ ఆర్థిక, సామాజిక ఇబ్బందులను అధికమించి ఉన్నత స్థానాలకు చేరి, దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం దగ్గర నుంచి స్వతంత్ర భారతవాణి నిర్మాణంలో మూడు దశాబ్దాల పాటు ఆయన సేవలు అందించారని, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చి హరిత మండలాలను అభివృద్ధి చేసి మొదటిసారి భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే దిశగా చేసి దేశాన్ని కరువు బారి నుండి కాపాడారని అదేవిధంగా 1971 వ సంవత్సరంలో భారత్ – పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి దేశానికి విజయం అందించడంలో ఆయన చేసిన కృషి గర్వించదగ్గ విషయమని, వీరు అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేద ప్రజల హక్కులను రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్టం రూపంలో అమలు కావడానికి బాబు జగ్జీవన్ రావ్ చేసిన కృషి వెలకట్టలేని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు నగరిమడుగు సుభాష్, జెట్టి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఎర్రబెల్లి మల్లికార్జున, హరినాథ్, ముల్లంగి గురవయ్య, బేతపూరి శ్రీనివాసులు, ప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చింతలను మరో మారు ఆదరించండి

విశాలాంధ్ర –గుర్రంకొండ: పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయి కృష్ణారెడ్డి శుక్రవారం గుర్రంకొండ మండలం ఎల్లుట్ల గ్రామంలో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని. సంక్షేమ పథకాల రారాజు రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన మొట్ట మొదటి ముఖ్యమంత్రిని తెలిపారు. బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు కులం మతం జాతి తేడా లేకుండా అందరికీ సమానంగా పరిపాలించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తెలిపారు ఆయన పరిపాలనలో 99 శాతం సంక్షేమ పథకాలు పేదలకు అందాయన్నారు ఈ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎంపీటీసీ రాజగోపాల్ రెడ్డి కుమార్ ఆనంద్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎండాకాలంలో వృద్దులు జాగ్రత్తలు పాటించాలి

-కొండయ్య హెల్త్ ఎడ్యుకేటర్

విశాలాంధ్ర-పీలేరు :– పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతల దృశ్య జాగ్రత్తలు వహించాలని లేనిచో ప్రాణాంతకమని, పి హెచ్ సి తలపుల హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు.శుక్రవారం గూడరేవుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు లి"అధిక ఎండలకు – జర భద్రం"లి అంశముపై అవగాహన కార్యక్రమాలు పి హెచ్ సి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి ఆదేశాలమేరకు నిర్వహించారు.అధిక ఎండలో బయట తిరగడం, పనిచేయడం, పిల్లలు ఆటలు ఆడటం ఉదయం పది గంటల ముందు,సాయంత్రం నాలుగు గంటల తరువాత మాత్రమే చేయాలని,లేనిచో వడదెబ్బకు లోనై ఒక్కోసారి ప్రాణాంతకం కావచ్చునని,ముఖ్యంగా వృద్దులు మరింత జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతేనే తప్ప ఎండలో తిరగరాదని,గాలి వీచే చల్లటి ప్రదేశాల్లో ఉండాలని,నీరు,మజ్జిగ,ఓ ఆర్ యస్ ద్రావణము, కొబ్బరి నీరు,నిమ్మరసం,తేలిగ్గా జీర్ణమయ్యే పౌష్టికాహారాలు విధిగా తీసుకోవాలని, కండరాలు నొప్పి,నీరసం,, కాళ్లుపట్టేయడం,వికారం, వాంతులు, అధికదాహం, కళ్లుతిరగడం, లాంటి వడదెబ్బ లక్షణాలు వుంటే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచిత చికిత్స పొందాలని వృద్దులకు కొండయ్య ఆరోగ్యసూత్రాలు వివరించారు. తర్వాత అందరికి ఓ ఆర్ యస్ పొట్లాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏ యన్ యం పాముస్నిసా, యం యల్ హెచ్ పి/ సి హెచ్ ఓ లావణ్య, గుణసుందరి వెల్ఫేర్ అసిస్టెంట్,దివ్య మహిళా పోలీస్,రూపసుందర్ రెడ్డి వెటనరి అసిస్టెంట్ సుధాకర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్

జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు:– పీలేరు మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఎం.ఆర్.పి.ఎస్ పీలేరు మండల అధ్యక్షులు చరణ్ కుమార్ అధ్యక్షతనబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడనిరాబోయే తరాలకు డా,, బాబుజగ్జవన్ రామ్ ఆశయాలను మహాజన నేతమాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం లో ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు..ఈ కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విద్దు రామకృష్ణ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, ఎం ఎస్ పీ పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎంఆర్పిఎస్ పీలేరు నియోజకవర్గ యువసేన అధ్యక్షులు ముస్తూరు విశ్వనాథ, కె.వి పల్లి ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాములు, ఎం.ఆర్.పి.ఎస్ పీలేరు మండలం అధ్యక్షులు చరణ్ కుమార్, ఎం ఎస్ పి పీలేరు మండల అధ్యక్షులు నరసింహులు, సీనియర్ నాయకులు మహేష్, గండికోట హుస్సేనయ్య, భాస్కర,రాజేష్, అన్నవరం, రాజశేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ నే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలి

- వాలంటీర్లు సేవలను అడ్డుకున్న దుర్మార్గుడు చంద్రబాబు

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పండి

వైస్సార్సీపీ మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.......

విశాలాంధ్ర–మదనపల్లిరూరల్: కొత్తఇండ్లు పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఇంటింటికి నిస్సార్ అహమ్మద్ ను పరిచయం చేసిన యువ నాయకులు ఇర్ఫాన్రాష్ట్రంలో ఎక్కడా అవినీతి లేకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఐదేళ్లు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించారని.. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైస్సార్సీపీ మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మదనపల్లె మండలం కొత్తఇండ్లు పంచాయతీలో శుక్రవారం నిస్సార్ అహమ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు ఇర్ఫాన్ నిస్సార్ అహమ్మద్ ను ఇంటింటికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.మహిళలు హారతులు పట్టారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలు చేసేవారిని ఓడించండి

బస్సుయాత్రలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి

విశాలాంధ్ర బద్వేలు : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఏపీ న్యాయ యాత్ర కొనసాగుతోంది. జిల్లాలోని బద్వేలునియోజకవర్గం కలసపాడు మండలం మీదుగా బద్వేలుషర్మిల న్యాయ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ మాట్లాడుతూ అధికారం ఇస్తే జగన్ అన్న హత్యా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సొంత బాబాయిని హత్య చేసిన నిందితులను పక్కన పెట్టుకున్నారని మళ్ళీ వాళ్ళకే ఎంపీ సీట్ ఇచ్చారని మండిపడ్డారు. జగన్ హంతకుడిని కాపాడుతున్నారని ఆరోపించారు. అవినాష్ దోషి అని తెలిసినా చర్యలు లేని నిందితులు దర్జాగా బయట తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తుతో అవినాష్‌ను కాపాడుతున్నారన్నారు. మాజీ మంత్రి వివేకాచావుకు కారణం అయిన అవినాష్ రెడ్డికి సీట్ ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. హంతకుడిని చట్టసభల్లో పంపాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అవినాష్ గెలిస్తే హంతకుల పాలన వస్తుందని.. హంతకులు గెలవకూడదని తాను ఎంపీ గా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇద్దరిని ఓడించాలన్నారు. 'మాట మీద నిలబడే వైఎస్సార్ బిడ్డగా మాట ఇస్తున్న. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కావాలా ? న్యాయం కోసం పోరాడే వాళ్ళు కావాలా? హంతకులకు ఓటు వేస్తే మనకు భవిష్యత్ ఉండదు. ఓటు వేసే ముందు ఒక సారి అందరూ ఆలోచన చేయాలి. నేను వైఎస్సార్ బిడ్డను... మీ బిడ్డను.. మీ బలాన్ని. 10 ఏళ్ళ రాష్ట్రాన్ని బాబు, జగన్ భ్రష్టు పట్టించారు. విభజన హామీల కోసం ఒక్కరూ పోరాటం చేయలేదు. జగన్‌కి మళ్ళీ ఓటు అడిగే హక్కు లేదు. ఇచ్చిన ఒక్క హామీ అమలు చేయలేదు. రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. రాష్ట్రాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డి, వైయస్ సునీత, బద్వేల్ కాంగ్రెస్ పార్టీఅసెంబ్లీ అభ్యర్థి ఎన్ డి విజయ్ జ్యోతి, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: బద్వేల్ నియోజకవర్గం, అమగంపల్లెలో శుక్రవారం బస్సుయాత్రలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల తన అన్న, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై నిప్పులు చెరిగారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ స్టేటస్ తీసుకు వస్తానని గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హోదాను బిజెపి పార్టీకి తాకట్టు పెట్టాడు అన్నారు. స్పెషల్ స్టేటస్ వచ్చివుంటే ప్రతి నియోజక వర్గానికి కనీసం వంద పరిశ్రమలు వచ్చివుండేవి అని, యువతకు ఎన్నో ఉద్యోగాలు వచ్చివుండేవి అని అన్నారు. రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందివుండేది అన్నారు. పోలవరం లేదు, రాష్ట్రానికి రాజధాని లేదు, కడప స్టీల్ ప్లాంట్ లేదు, కడప బెంగుళూర్ రైల్వే లైన్ లేదు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తమ్ముడు వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన అవినాష్ రెడ్డికే మరలా కడప ఎంపి సీటు ఇవ్వడం ఎంత వరకు సబబో ప్రజలు ఆలోచించాలి అన్నారు. దోషులు వాళ్ళే అని సిబిఐ చెబుతున్నా, సాక్షాలున్నా, వాంగ్మూలాలు, ఆధారాలున్నా కూడా ఈరోజు వరకు వాళ్లకు శిక్షపడలేదు అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హత్య చేసిన వారిని, చేయించిన వారిని కాపాడుతున్నాడు అని నిప్పులు చెరిగారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని ప్రజలు అధికారం ఇస్తే హంతకులను కాపాడేందుకు అధికారాన్ని వినియోగిస్తున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నాన్నను హత్య చేసిన అవినాష్ రెడ్డి తిరిగి ఎంపీ కాకుండా అడ్డుకునేందుకే నేను కడప ఎంపిగా బరిలోకి దిగుతున్నాను అన్నారు. న్యాయం వైపు నిలబడ్డ రాజశేఖర్ రెడ్డి బిడ్డనైన నన్ను ఎంపి గా గెలిపించాలి అని ప్రజలను కోరారు. బద్వేల్ నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థిగా విజయజ్యోతిని గెలిపించమని అన్నారు. వైఎస్ఆర్సిపి నుంచి కేంద్ర మంత్రిగా చేసిన కిల్లి కృపారాణి అమగంపల్లెలో వైఎస్ షర్మిల చేతులమీదుగా కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాశినాయన మండలం అమగం పల్లె నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర ఇటుకలపాడు మీదుగా వరికుంట్ల, నరసాపురం, కలసపాడు, పోరుమామిళ్ల, బద్వేల్ వరకు సాగింది. ఈ బస్సు యాత్రలో తులసి రెడ్డి, వివేకానందరెడ్డి కుమార్తె సునీత, రాజశేఖర్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థి విజయజ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ అన్వర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి: రితేష్‌రెడ్డి

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువ నేత రితేష్ రెడ్డి 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కువైట్లో ఉన్న బద్వేల్ వాసులను కలుసుకొని వారి కష్టసుఖాలను తెలుసుకొని రాబోయే ఎన్నికల్లో బిజెపి టిడిపి జనసేన పార్టీల కూటమికి అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే మన ప్రభుత్వంలో బద్వేల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి మరియు బద్వేల్ నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చుటకు నేను తోడుగా నిలబడతానని అక్కడ జరిగిన సమావేశంలో తెలిపారు. ఇందులో భాగంగా కువైట్ నగరంలో మన ప్రాంత ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమేశ్వరం. బ్రహ్మానంద రెడ్డి, కుంభగిరి.రాజశేఖర్ రెడ్డి, జెనిబి సుబ్బారెడ్డి, వరికుంట.బాబు హరి, బోవిల్ల అబి రెడ్డి గారి పెంచల్ రెడ్డి, లక్కిరెడ్డి ఓబుల్ రెడ్డి,అరవ మురళి రెడ్డి , అట్లూరు క్రాస్ రోడ్డు ఎగువపల్లి.సుబ్బరాయుడు యాదవ్ , సుబ్బయ్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కృష్ణాజలాల క్రెడిట్ ఎవరిదో?

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గంలో నలు దిశలా చేరిన కృష్ణాజలాల అంశం తెరపైకి రానుంది. ఎన్నికల వేళ ఈ అంశాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమదంటే తమదే నంటూ గొప్పలు చెప్పుకోవడం కనిపిస్తోంది. కృష్ణాజలాల పూర్వా పరాలను పరిశీలిస్తే..కృష్ణాజలాల రాకతో సుమారు నాలుగు దశాబ్దాలకాలం నాటి ఈ ప్రాంత రైతుల ఆకాంక్ష నెరవేరింది. చిత్రావతిలో కృష్ణాజలాలు పుష్కలంగా ఉండటంతో రైతులు కూడా వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నారు. గతంలో వర్షాధారంపై ఆధారపడి సాగు చేసుకునే రైతులకు కృష్ణాజలాలు కాస్త ఊరటనిస్తున్నాయి. చెరువుల్లోనూ చెక్‌డ్యామ్‌ల లోనూ పంట కాల్వల్లోనూ నీరు ఉండటంతో గొట్టపుబోర్లలో కూడా నీరు సమృ ద్ధిగా ఉంది. కృష్ణాజలాల రాకముందు సాగునీటి కోసం ఈ ప్రాంత రైతులు అష్టకష్టాలు పడేవారు. అప్పట్లో కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థి తులు ఎదుర్కొన్నారు. ఒక ఏడాది వర్షం వస్తే తదనంతరం కరువు పరిస్థితులు నెలకొనేవి. చివరకు గొట్టపు బోర్లలో కూడా నీటి మట్టం తగ్గిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఒక వైపు వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండగ, మరోవైపు అరకొరగా పండిం చిన దిగుబడికి గిట్టుబాటు ధర లభించక రైతులు సతమతమయ్యేవారు. సాగునీరు లభించని పక్షంలో చీనీ, సన్ననిమ్మ వంటి ఉద్యాన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయి. దీంతో విధిలేని పరిస్థితుల్లో ఎండిన చీనీచెట్లు, సన్ననిమ్మ చెట్లకు రైతులు గొడ్డలికి పనిచెప్పాల్సి రావడం హృదయ విదారకరం. అలాగే మరికొంత మంది రైతులు చీనీచెట్లను తెగనరికి వంట చెరుకుగా బొగ్గులబట్టీలకు విక్రయించు కోవాల్సిన దుస్థితి ఎదురైంది. పాతాళ అంచులుతాకేదాక లోతుచేసి నా గంగ పైకిరాని పరిస్థితి. ఇక 1500 నుంచి రెండువేల అడుగు లు లోతుచేసినా నీరు దొరకని పరిస్థితి. ఇలా కరువు కాటకాలు, దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొన్న అన్నదాతలకు కాలం కలిసొచ్చింది. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుడుతారన్న నగ్న సత్యం దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చొరవతో అన్నదాతల కల సాకారమైంది. ఈ ప్రాంత వాసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సాగునీటి రంగంపై ఓ ఆలోచనకు వచ్చారు. జలజయజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గండికోట ప్రాజెక్టు నిర్మాణం పులివెందుల ప్రాంత రైతులకు శ్రీరామరక్ష అన్న వైఎస్సార్ ఆశయం బలపడింది. దీంతో ఆయన హయాంలో గండికోట ప్రాజెక్టు సుమారు 80 నుంచి 90శాతం వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత మూడేళ్ల కాలం అంటే 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నా గండికోట ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. ఇక 2014లో అధికారం చేపట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు గండికోట పూర్తి నిర్మాణానికి చేయూతనందించారు. గండికోట ప్రాజెక్టు మిగులు నిర్మాణ పనులు చంద్ర బాబు హయాంలో పూర్తయ్యాయి. దీంతో పైడిపా లెం, చిత్రావతి ప్రాజెక్టులకు నీరందించేందుకు మార్గం సుగ మమైం ది. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో గండికోట నుంచి పైడిపాలెం రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చాయి. తదు పరి ఏడాది అంటే 2017లో పైడిపాలెం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా చిత్రావతికి నీరందించారు. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ సాగునీటి రంగంపై తండ్రి వైఎస్సార్ తరహాలో దృష్టి సారించారు. జగన్ పాలనలో అటు గండికోట ఇటు చిత్రావతి ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీటిని చేర్చారు. చిత్రావతిలో సుమారు 10టీఎంసీల నీరు ఉండేలా జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో పులివెం దుల నియోజకవర్గ ప్రాంతంలో చెరువు లలో కూడా నీరు పుష్కలంగా ఉంది. దీంతో 200 అడుగులు లోతు చేస్తే చాలు గంగ పైకి వస్తోందని రైతులు చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో కృష్ణాజలాల క్రెడిట్‌ను ప్రధానాంశంగా చేసుకోనున్నారు.

సుండుపల్లిలో ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లెలో ముస్లిం సోదరులకు భారీ ఇఫ్తారు విందు ఏర్పాటుకు రాజంపేట నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి. ముస్లిం సోదరులకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముఖ్య నాయకులు వైస్సార్సీపీ.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, గాలివీటి విజయ్ సాగర్ రెడ్డి, మేడ మధు సూధన్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాసు లు రెడ్డి, అన్నమాచార్య కాలేజి అధినేత ఎల్లారెడ్డి,వైస్ ఎంపీపీ రెడ్డెమ్మ,యర్రపు రెడ్డి అజయ్ రెడ్డిలు ఇఫ్తార్ విందును వడ్డించారు.

వైసిపిలో చేరిన 50 కుటుంబాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చలమా రెడ్డి పల్లెలో ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష ,మేయర్ సురేష్ బాబు, కార్పొరేటర్ సుబ్బారెడ్డి, నాయకులు బాలకొం డయ్య ,ఆధ్వర్యంలో శుక్రవారం వైసీపీ పార్టీ కండువా కప్పు కున్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మేయర్ సురేష్ బాబు, మాట్లాడు తూ రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు పేదలకు అందు తున్నా యని ఆదరణ చూసి వైసిపి పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమలు ఆంధ్ర ప్రదేశ్లో ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 98% పూర్తిచేసిన ఘనత మా నాయ కులు జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల అకౌంట్ల లో పడేవిధంగా చేసిన ఘనత మా నాయకులు జగన్మోహన్ రెడ్డికే శ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, రామ లక్ష్మణ్ రెడ్డి, కిరణ్, మాజీ కార్పొరేటర్ బాలకొండ య్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాస్టర్ అహ్మద్, బెల్లం సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలక్షణ రాజకీయ వేత్త జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-పులివెందుల: భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప విలక్షణమైన రాజకయ వేత్త అని ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కలాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్ఎస్ బేగ్ కొనియాడారు. పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలో బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా ఇర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం విద్యార్థులు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా వివరించారు. డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ గారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు రంజాన్ తోఫా పంపిణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని రాజీవ్ సర్కిల్‌లో ఉన్న బాబా టింబర్ డిపో ప్రొప్రైటర్ షేక్ సంధాని బాష ఆధ్వర్యంలో దివ్యాంగులకు రంజాన్ తోఫా పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవాసొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా దివ్యాంగులు కూడ రంజాన్ పండుగ జరుపు కోవాలని నిత్యావసర సరుకులు రంజాన్ తోఫా రూపంలో అందించడం జరిగిందని, దివ్యాంగులు కూడ సమాజంలో కలిసి మెలిసి పండుగ జరుపుకోవాలని అన్నారు. బాబా టింబర్ డిపో అధినేత సంధాన బాష హాజరైన ప్రతి దివ్యాంగునికి రూ.1100 విలువ చేసే రంజాన్ తోఫా కిట్టు ను అందించడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్ర మంలో గౌరవ సలహాదారుడు చలపతి రావు, కార్యదర్శి రషీద్, యదార్థుడు, కరీముల్లా, ఖాదర్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-కడప రూరల్ : పేద వర్గాల అభ్యుద యానికి అలుపెరుగని కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి అని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మొదటగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడు గు వర్గాల అభ్యున్నతి,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేని దని అన్నారు. దేశంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్న తికి మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. బాబూజీ గొప్ప వక్త అని, ఆయనకు ఆంధ్రా యూని వర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరిం చిందన్నారు. అలు పెరుగని తన సుదీర్ఘ రాజకీ య ప్రస్థానికి ఇక సెలవం టూ, 1986, జులై 6న తుదిశ్వాస విడిచారన్నారు. జీవిత మంతా దేశ సేవకు అంకితం చేసి నవ భారత నిర్మాణంలో నాల్గు దశాబ్దాలు అవిరళ కృషి చేసిన బాబూ జగజ్జీవనరాం పాత్ర చిరస్మరణీ యమైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్, చంద్రశేఖర్, గంగా సురేష్, సిపిఐ సీనియర్ నాయకులు సావన్ సుధాకర్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కె.మునయ్య, నాగార్జున పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర-పులివెందుల: మహిళా సంక్షేమమే తెలుగుదేశంపార్టీ (కూటమి) ధ్యేయమని పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అలియాస్ బిటెక్ రవి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగం గా ఆయన శుక్రవారం పులివెందుల నియోజకవర్గ పరిధి లోని తొండూరు మండలం పాలూరు, లింగాల మండలం లోని ఇంటి ఓబాయపల్లి, రామాపురం గ్రామాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో, టిడిపి ,బిజెపి, జనసేన,శ్రేణులతో సమావేశమై వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ తన పర్యటనను కొనసాగించారు. టీడీపీ, జనసే, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్న వారందరికీ ఒక్కొక్కరికి యేటా 15 వేల రూపాయలు అందించటం జరుగుతుంద న్నారు.. మే 13న జరిగే ఎన్నికల్లో పులివెందుల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్న భుపేష్ రెడ్డిల సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను స్థానికుడనని, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని పులివెందుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆయా మండల ఇంచార్జిలు,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం గుణకపల్లె గ్రామంలో శుక్రవారం వైసీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల మండల వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డి గ్రామంలో కలియ తిరిగారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన గడప గడపకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్య మన్నారు. రాబోవు ఎన్నికలల్లో పులివెందుల అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి వైఎస్ జగన్, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

భారీ జనసమీకరణతో సత్తా చాటుకున్న బత్యాల వర్గీయులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు కు రాజంపేట టిడిపి నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని శుక్రవారం ఉద యం బత్యాల చంగల్ రాయులు, ఆయన అనుచర వర్గీయులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. శివాలయం సమీపంలో బత్యాలకు పోతురాజు నవీన్ హిటాచ్ యంత్రం ద్వారా గజమాల వేసి అభిమానాన్ని చాటుకున్నా రు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ జన్మనిచ్చిన రైల్వేకోడూరు ను వదులుకుని 2019 లో రాజంపేట అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయినా పార్టీకి, పార్టీ కార్యకర్తల కు నాయకులకు అండగా నిలబడి అదుకున్నా నన్నారు. నాడు సుగవాసి సుబ్రమణ్యం ఎక్కడ ఉన్నారని నిలదీశారు. కార్యకర్తల అభీష్టం మేరకే నిర్ణయం తీసుకుం టానన్నారు. వెంటనే అదిష్టానవర్గం రంగప్రవేశం చేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిత్వంపై పునఃపరిశీలన చేయక పోతే 4 నియోజకవర్గాలపై ముప్పు ప్రమాదం ఏర్పడుతుం దని కార్యకర్తలు నాయకులు మహిళలు పేర్కొన్నారు. ర్యాలీ సక్సెస్ చేశారు. భారీ జనసమీకరణతో సత్తా చాటుకున్నారు. ర్యాలీ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి ఆలయం నుండి ర్యాలీ కొనసాగింది. అనూ హ్య సంఖ్యలో అబిమా నులు తరలివచ్చా రు. రాజంపేట నియోజక వర్గంలో టిడిపికి దిక్కులేక అట్టడుగుకు పడిపోయిన సమయంలో చంద్రబాబు బత్యాల చంగల్ రాయులుకు ఇంఛార్జి పదవి కట్టబెట్టారు. ఆనాటి నేటి వరకు పార్టీని తన భుజస్కంధాలపై వేసుకుని నాయకులకు కార్యకర్తలకు అండగా నిలబడి టిడిపి పార్టీకి బలం చేకూర్చి పెట్టారు. నాడు సుగవాసి సుబ్రమణ్యం ఎక్క డ ఉన్నారని బత్యాలు అనుచరులు ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి ర్యాలీ చేపట్టారు. ర్యాలీకి వచ్చిన అబిమానులను, అదుపు చేయడం బత్యాల అనుచర వర్గానికి సాధ్యం కాలేదు. పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, గ్రంధి బాలసుబ్రమ ణ్యం, శోడిశెట్ట భాస్కర్, శ్రీరాం గణేష్, లాల్ భాష, యామ ల ఈశ్వరయ్య, పోతురాజు సుమన్ ర్యాలీలో పాల్గొన్నారు.

టిడిపిలో 50 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర - కడప : తెలుగుదేశం పార్టీలో శుక్రవారం వల్లూరు మండ లానికి చెందిన 50 వైసిపి కుటుంబాల వారు టిడిపిలో చేరారు. తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి టిడిపి కండువాలు కప్పి ఆహ్వానిం చారు. అనంతరం మండలంలోని సి. కొత్తపల్లి, ఇసుకపల్లి, అక్షింతల ఓబాయపల్లి,గంగాయపల్లి, వల్లూరు నందు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు సూపర్ పథకాలు గురించి వివరిస్తూ ముందుకు వెళ్లారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే నాలుగువేల రూపాయలు పింఛన్ అందిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో పుత్త చైతన్య రెడ్డి , లేబాక నాగేశ్వర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఓబులేసు, వెంకటసుబ్బారెడ్డి, నారాయ ణరెడ్డి, చెన్నారెడ్డి, వెంకట సుబ్బ రాయుడు, టిడిపి నాయకులు కార్యకర్త లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాచమల్లు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గోపవరం పంచాయతీలోని భగత్‌సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, సర్పంచ్ గద్దెమోషలు ఘణం గా స్వాగతం పలికారు. ఈ సందర్భం గా వారు ప్రతి ఇంటికి వెలుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పాలనతో పాటు ప్రొద్దుటూరులో చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్ధించారు. మీకు మీ కుటుంబానికి మేలు చేసి ఉంటేనే తిరిగి తమను ఆశీర్వదించాలని అన్నారు. కుల, మతాలకు పార్టీలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు కొండయ్య, వార్డు మెంబర్‌లు మధు, సిద్దయ్య, వెంకట్, ఎంపీటీసీ భూషణ్ రవి, దస్తగిరిరెడ్డి, వైకాపా నాయకులు వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.